




తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 182 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శుక్రవారం- 29 - మే - 2026

Published From Kurnool : Circulated at `Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు మరమ్మతు పనుల వాయిదా..



నగరంలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీకనకదుర్గమ్మ ఆలయ ఘాట్ రోడ్డు పనుల మరమ్మతును ఆర్ అండ్ బీ అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు.

విజయవాడ, మే28: నగరంలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీకనకదుర్గమ్మ ఆలయ ఘాట్ రోడ్డు పనుల మరమ్మతును ఆర్ అండ్ బీ అధికారులు తాత్కాలికంగా వాయిదా వేశారు. శుక్రవారం నుంచి ఘాట్ రోడ్డుపైకి భక్తుల రాకపోకలకు యథావిధిగా అనుమతి ఇస్తామని తెలిపారు. భారీగా ఎండలు, వడగాల్పుల కారణంగా.. మిగతా..2లో

## పిడుగు పడి జిల్లాలో ఏటా 15-20 మంది దుర్మరణం



వాతావరణశాఖ హెచ్చరిక – ఎల్‌నినోతో పెరిగిన ఉపద్రవం

వారం రోజులు అప్రమత్తంగా ఉండాలని సూచన

అమరావతి : పిడుగుపాటుకు గురై పల్నాడు జిల్లాలో ప్రతి ఏటా 15 నుంచి 20 మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నారని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ఏప్రిల్, మే నెలల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు కుటుంబాల్లో తీరని విషాదం నింపుతున్నాయి. వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులనే పిడుగులు ఎక్కువగా బలి తీసుకుంటున్నాయి. పిడుగుల కాలంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఎల్‌నినోతో 48 డిగ్రీల ఎండలు, పిడుగుల వర్షాలు: ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం పగటిపూట మిగతా..2లో

## మహాలక్ష్మికి స్మార్ట్ కార్డులు..




- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వ ప్రత్యేకంగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డుల జారీ చేయనున్నది.

హనుమకొండ: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వ ప్రత్యేకంగా మహాలక్ష్మి స్మార్ట్ కార్డుల జారీ చేయనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఆర్టీసీలో విద్యార్థులకు రాయితీ, ఉద్యోగులకు, ఇతరులకు నెలవారీగా సీజన్ పాస్ అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే తరహాలో మహాలక్ష్మిలకు

### హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

## హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా అప్పట్లో రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.
- తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ ప్రతిధ్వనించే తారకమంత్రం ఎన్టీఆర్ అంటూ సీఎం కొనియాడారు.



హైదరాబాద్: హైదరాబాద్‌లోని మైత్రీవనం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా అప్పట్లో రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా ఇవాళ ఎన్టీఆర్ 103 జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. తెలుగు జాతి గుండెల్లో ఎప్పటికీ ప్రతిధ్వనించే తారకమంత్రం ఎన్టీఆర్? అంటూ సీఎం కొనియాడారు. హైదరాబాద్‌లో ఉదయం ఎన్టీఆర్ ఘాట్? వద్ద ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌తో పాటు ఎన్టీఆర్ కుమార్తె ఎంపీ పురందేశ్వరి సహా కుటుంబసభ్యులు నివాళి అర్పించారు. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఎన్టీఆర్?కు ఘనంగా నివాళి అర్పించారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చరగని ముద్రవేశారని గుర్తుచేసుకున్నారు. మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణను ప్రత్యక్షంగా చూద్దాం..

### తడిసిన ధాన్యానికి కనీస

## మద్దతు ధర చెల్లిస్తాం



- 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వరి రైతులకు మాటిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
- 8.5 లక్షల మంది రైతులకు రూ. 8,400 కోట్లు నగదు చెల్లించామన్నారు.

హనుమకొండ, మే 28: 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని వరి రైతులకు మాటిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మిగతా..2లో

### ఏపీ మద్యం కుంభకోణం కేసు...

## ఏడున్నర గంటల పాటు విజయసాయిరెడ్డి విచారణ




- బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారించిన అధికారులు
- మద్యం పాలసీ కేసుతో తనకు సంబంధం లేదన్న విజయసాయిరెడ్డి
- రాజ్ కెసిరెడ్డి పేరు తప్ప తాను ఎవరి పేరు చెప్పలేదని వెల్లడి

అమరావతి : ఏపీ మద్యం కుంభకోణం కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని

### నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

## ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్ !

రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు




ఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21 నిర్వహించే రీటెస్ట్ లో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్ తయారీ నుంచి ఫలితాల వరకు నిశితంగా పరిశీలించనుంది. ఢిల్లీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. జాతీయ మీడియా వివరాల ప్రకారం ఢిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి ప్రక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నీట్ రీ టెస్ట్ కు సంబంధించిన పరిణామాలను ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి ప్రతి అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని వివరించాయి. మిగతా..2లో

### ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా

## తదుపరి సీఎంగా డీకే శివకుమార్

- రాజీనామా లేఖ ఇచ్చి లోక్‌భవన్ నుంచి వెళ్లిపోయిన సిద్ధరామయ్య
- సిద్ధరామయ్య స్థానంలో సీఎం పదవి చేపట్టనున్న డీకే శివకుమార్!





ఢిల్లీ : కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్దరామయ్య రాజీనామా చేశారు. ఉపముఖ్యమంత్రి ఑ఖ శివకుమార్‌తో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ బెంగళూరులో లేనందున గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ రాజీనామా పత్రాన్ని స్వీకరించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం తన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌కు గవర్నర్ వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత సిద్ధరామయ్య రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారు. తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సిద్దరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాను రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గవర్నర్ బెంగళూరు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.

### నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను: సిద్ధరామయ్య

రాజీనామా సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారు. తాను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానని సిద్ధరామయ్య చెప్పారు. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదన్నారు.

### ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం

## అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది




- ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ నివాళి
- ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్
- రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస
- ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నడుపుతోందని వెల్లడి

అమరావతి : దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి

## ఒకే కార్డులో అన్ని సంక్షేమ పథకాలు

సమగ్ర సంక్షేమ కార్డుపై

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్‌తో పారదర్శకత,

అర్హులకే ఫలాలు అందేలా చర్యలు



హైదరాబాద్, మే 28.(వార్త నిర్భయం,) రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు - యూనిఫైడ్ కార్డ్' రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో సీఎం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. కార్డులో ఏముంటాయి?

**ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్**

కార్మిక శాఖ, విద్యాశాఖ, బీమా పథకాల లబ్ధి వివరాలు

ప్రజల ఆరోగ్య ప్రొఫైల్

ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే డేటా

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు

ఈ డేటాను కృత్రిమ మేధస్సు సహాయంతో విశ్లేషిస్తే పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. నిజమైన అర్హులకు పథకాలు కచ్చితంగా చేరతాయని, అదే సమయంలో అనర్హులను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. అవసరమైతే ఆధార్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇవ్వడంపైనా ఆలోచించాలన్నారు. మరణ ధృవీకరణ పత్రం జారీ అయిన వెంటనే ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరి తక్షణ చర్యలు మొదలయ్యేలా వ్యవస్థ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరుగా కార్డులు జారీ చేసే విధానానికి బదులుగా, ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఒకే సమగ్ర కార్డు ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న యువ అధికారులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. కేరళ తరహాలో గల్ఫ్ దేశాలకు వెళ్లే ఉద్యోగుల కోసం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, పాస్‌పోర్ట్, వీసాల సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు

## ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్



- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు

అమరావతి: యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మహానాడు వేదికగా చంద్రబాబు సంచలన నిర్ణయం..
# చట్టసభల్లో మహిళలకు 33శాతం సీట్లు!

కేంద్రం పరిధిలో అన్ని పార్టీలు దీనికి అంగీకరించకపోయినా, తమ పార్టీ పరంగా ఈ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం తీసుకొచ్చే మహిళా బిల్లుకు టీడీపీ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఒకప్పుడు వరకట్నం ఇవ్వడం భారంగా ఉండేదని, కానీ నేడు ఆడపిల్లలకు 'రివర్స్ డౌరీ' ఇచ్చే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలు రాజకీయంగా ముందుండాలని, వారిని నడిపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'ఆడబిడ్డల జోలికి వస్తే అదే మీకు చివరి రోజు' అని ఇదే వేదికగా ప్రతిపక్షాలకు చంద్రబాబు హెచ్చరికలు జారీ చేశారు.

## ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు మరమ్మతు పనుల వాయిదా..

ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు కొనసాగించలేమని ఆర్ అండ్ బీ అధికారులు వివరించారు. తొలుత ఈ ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు మంగళవారం (మే 26వ తేదీ) నుంచి చేపట్టాలని దేవస్థానం ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ పనులు జూన్ 12వ తేదీ వరకు కొనసాగుతాయని వెల్లడించారు. దీంతో ఇంద్రకీలాద్రిపై అమ్మవారిని దర్శించుకునే భక్తులకు పలు ఆంక్షలు విధించారు. కొండపైకి వివిధ మార్గాల్లోల రావాలంటూ భక్తులకు స్పష్టం చేశారు. అయితే విజయవాడలో ఎండలు మండిపోతున్నాయి. వేడి గాలులు వీస్తున్నాయి. దీంతో మధ్యాహ్నం వేళ.. పనులు చేయాలంటే అధికారులే కాదు.. కార్మికులు సైతం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం దేవస్థానం ఉన్నతాధికారులకు చేరింది. దీంతో ఈ ఘాట్ రోడ్డు మరమ్మతు పనులను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం
# అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది

సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు. ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు... ఏడున్నర గంటల
# పాటు విజయసాయిరెడ్డి విచారణ

ఈడీ సుమారు ఏడున్నర గంటల పాటు విచారించింది. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మద్యం పాలసీ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. తాను ఎవరి పేర్లను అధికారులకు చెప్పలేదని వెల్లడించారు. మద్యం కుంభకోణానికి సంబంధించిన విషయాలన్నీ రాజ్ కెసిరెడ్డికి మాత్రమే తెలుసని చెప్పానని వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా గతంలో సీజ్ చేసిన మొబైల్ ఫోన్‌లలోని వివరాలను ఈడీ అధికారులు సేకరించారని తెలిపారు. లోపల ప్రశ్నలు, విచారణలు పెద్దగా ఏమీ జరగలేదని పేర్కొన్నారు. తన ఫోన్‌లోని డేటా ట్రాన్స్ ఫర్ కోసం పిలిచినట్లు చెప్పారు. వారికి అవసరమైన సమాచారం తన ఫోన్‌లో ఉంటుందనే ఉద్దేశంతో ఆ డేటాను తీసుకున్నట్లు చెప్పారు. మద్యం పాలసీ కుంభకోణం ఎలా జరిగింది, ఏం జరిగిందనే విషయాలు తెలిసిన వ్యక్తి రాజ్ కెసిరెడ్డి మాత్రమే అన్నారు. ఇప్పటి వరకు తాను ఆయన ఒక్కరి పేరు తప్ప ఎవరి పేరునూ చెప్పలేదని అన్నారు. సిట్ అధికారులకైనా, ఈడీ అధికారులకైనా తాను ఇదే విషయం చెప్పానని అన్నారు. తనను ఎవరు లక్ష్యంగా చేసుకున్నా భయపడే వ్యక్తిని కాదని వ్యాఖ్యానించారు. తిరుమల వెంకన్న సాక్షిగా తాను ఎలాంటి తప్పు చేయలేదని విజయసాయిరెడ్డి అన్నారు.

## పిడుగు పడి జిల్లాలో ఏటా 15-20 మంది దుర్మరణం

45-48 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆది, సోమవారాల్లో జిల్లాలో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి జల్లులు కురిశాయి. వడగాల్పులు తీవ్రంగా వీస్తున్నాయి. రాబోయే వారం రోజులు పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుందని వాతావరణశాఖ తెలిపింది. పిడుగుపాటు బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

### వర్ష సమాచారానికి 'మేఘ్‌దూత్' యాప్:

భారత వాతావరణశాఖ (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియాలజీ, ఐసీఏఆర్ సంయుక్తంగా రూపొందించిన 'మేఘ్‌దూత్' యాప్ ద్వారా వర్షంపై ముందస్తు సమాచారం తెలుసుకోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫోన్ నంబరు, రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ వివరాలు నమోదు చేసి లాగిన్ కావాలి. వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి వేగం, దిశ, తేమ శాతం వంటి వివరాలు ఇందులో ముందుగానే లభిస్తాయి. 500 మీటర్ల పరిధిలో 'దామిని' హెచ్చరిక: పిడుగుల కారణంగా ప్రతి ఏటా పదుల సంఖ్యలో ప్రజలు, వందలాది పశువులు మృత్యువాత పడుతున్నాయి. ఈ ప్రమాదాల నివారణకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటీరియాలజీ, ఎర్త్ సిస్టమ్ సైన్స్ ఆర్గనైజేషన్ కలిసి 'దామిని' యాప్‌ను అందుబాటులోకి తెచ్చాయి. 500 మీటర్ల వ్యాసార్థంలో పిడుగు పడే అవకాశాన్ని ఈ యాప్ గుర్తించి ముందే హెచ్చరిస్తుంది. దీని సాయంతో సురక్షిత ప్రాంతానికి వెళ్లి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు.

## 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం
# ఇన్‌కమ్‌లో ఏబూ టాప్, టీఎంసీ సెకండ్

2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం- అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 52 శాతం తగ్గుదల- ప్రాంతీయ పార్టీల ఇన్‌కమ్‌లో తెలుగుదేశం ఫస్ట్ ప్లేస్

ఢిల్లీ : 2024-25 ఆర్థిక సంవత్సరంలో 36 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 51.57 శాతం తగ్గింది. అంతేకాకుండా ఇందులోని 21 పార్టీలు తాము ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) మే 27న నివేదికను విడుదల చేసింది. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 67 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీల్లోని 36 పార్టీల వార్షిక ఆడిట్ ఖాతాలను ఏడీఆర్ విశ్లేషించింది. 2025 అక్టోబర్ 31 గడువు తేదీ ముగిసిన తర్వాత 207 రోజులు గడిచినా కూడా, మిగిలిన 31 పార్టీలు తమ ఆడిట్ నివేదికలను ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచలేదని ఈ నివేదిక పేర్కొంది.

### ఏడీఆర్ రిపోర్టు ప్రకారం

2024-25 ఆర్థిక సంవత్సరంలో 36 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం రూ. 1,192.94 కోట్లుగా నమోదైంది. ఇది 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదాయంతో (రూ.రూ. 2,463.17 కోట్లు) పోలిస్తే రూ. 1,270.23 కోట్లు తక్కువ. పర్సంటెజీలో చూస్తే 51.57 శాతం తగ్గింది. అయితే, ఈ పార్టీలు ప్రకటించిన మొత్తం ఖర్చు రూ. 1,433.07 కోట్లకు చేరింది. ఇది వాటి మొత్తం ఆదాయం కంటే రూ. 240.12 కోట్లు లేదా సుమారు 20 శాతం అధికం కావడం గమనార్హం. మొత్తం ఆదాయంలో దాదాపు 69 శాతం వాటా, మొత్తం వ్యయంలో 77 శాతానికి పైగా వాటా కేవలం మొదటి ఐదు పార్టీలదే.

### అధిక ఆదాయం పొందిన ప్రాంతీయ పార్టీ ఏదంటే?

2024-25 ఆర్థిక సంవత్సరంలో అధిక ఆదాయం పొందిన ప్రాంతీయ పార్టీగా తెలుగుదేశం నిలిచింది. ఈ పార్టీ రూ. 228.31 కోట్లు ఆదాయాన్ని పొందింది. ప్రాంతీయ పార్టీల పొందిన మొత్తం ఆదాయంలో ఇది 19.14 శాతం. టీడీపీ తర్వాతి స్థానాల్లో టీఎంసీ రూ. 219.35 కోట్లు, వైసీపీ రూ. 140.39 కోట్ల ఇన్‌కమ్‌ను పొందాయి. ఖర్చుల పరంగా చూస్తే వైసీపీ అత్యధికంగా రూ. 340.20 కోట్లు ఖర్చు చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో బీజేడీ రూ. 288.44 కోట్లు, టీఎంసీ రూ. 227.59 కోట్లు ఖర్చు చేశాయి. మొత్తం 36 పార్టీల్లో 21 పార్టీలు 2024-25 ఆర్థిక సంవత్సరంలో తాము ఆర్జించిన ఆదాయం కంటే ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేశాయని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది.

### ఏడీఆర్ రిపోర్టు ప్రకారం

వైసీపీ, టీఎంసీ, బీఆర్ఎస్, బీజేడీ, జేడీయూ, ఎస్పీ సహా పలు పార్టీలు తమ ఆదాయాన్ని మించి ఖర్చు చేశాయి. అదే సమయంలో 15 ప్రాంతీయ పార్టీలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని ఖర్చు చేయకుండా ఆదా చేశాయి. అత్యధికంగా డబ్బులు ఆదా చేసిన పార్టీగా టీడీపీ నిలిచింది. ఆ పార్టీ రూ. 166.98 కోట్లను ఖర్చు చేయకుండా పొదుపు చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర నవనిర్మాణ సేన రూ. 36.27 కోట్లు, అన్నాడీఎంకే రూ. 35.86 కోట్లతో నిలిచాయి.

డొనేషన్స్ ప్రధాన ఆదాయ వనరు

ప్రాంతీయ పార్టీలకు నిధుల సమీకరణలో స్వచ్ఛంద విరాళాలే ప్రధాన వనరుగా నిలిచాయి. అన్ని పార్టీలకు కలిపి విరాళాలు, చందాల ద్వారా రూ. 702.36 కోట్లు సమకూరాయి. అత్యధిక విరాళాలను పొందిన ప్రాంతీయ పార్టీగా టీఎంసీ (రూ. 184.08 కోట్లు) నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో వైసీపీ (రూ. 140.05 కోట్లు), టీడీపీ (రూ. 85.20 కోట్లు) నిలిచాయి. 15 ప్రాంతీయ పార్టీలు తమ మొత్తం వ్యయంలో 55 శాతానికి పైగా ఎన్నికల ప్రచారం కోసమే ఖర్చు చేశాయి.

# రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్

మొదటి పేజి తరువాయి

బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్-జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

### క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు. "రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః

### సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం

సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.

విజయానికి దగ్గరి దారులు లేవు

కష్టపడటం ఒక్కటే విజయానికి మార్గమని, దానికి దగ్గరి దారులు ఉండవని లోకేష్ తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. "నేను మా నాన్నగారితో పోటీ పడాలంటే ఆయన కంటే ఎక్కువ కష్టపడాలి. నా పాదయాత్రలో రోజూ పోరాటం ఎదుర్కొన్నాను. 2019లో ఓడిపోయినా భయపడలేదు, 2024లో 91 వేల మెజారిటీతో గెలిచాను. ఆ రోజు భయపడి ఉంటే ఇది సాధ్యమయ్యేది కాదు" అని అన్నారు. పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదని, ఒక్క ఓటమి జీవితాన్ని నిర్ధారించదని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

### యువత రాజకీయాల్లోకి రావాలి

యువత రాజకీయాల్లోకి రావాలని, తెలుగుదేశం పార్టీ వారికి సముచిత అవకాశాలు కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలని సూచించారు. మహిళా సాధికారత ప్రతి ఇంటి నుంచే మొదలుకావాలని, వారికి 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ఏకైక అజెండా అని, పెద్ద పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు వేమూరి సాత్విక్, చరణ్ యాదవ్, సత్యసాయి పవన్ కుమార్, ఖ్యాతి వర్ధిని పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యానికి కనీస మద్దతు ధర చెల్లిస్తాం

మొదటి పేజి తరువాయి

ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 8.5 లక్షల మంది రైతులకు రూ. 8,400 కోట్లు నగదు చెల్లించామన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలిస్తామని వెల్లడించారు. తడిసిన ధాన్యానికి సైతం కనీస మద్దతు ధర చెల్లిస్తామని ప్రకటించారు. ఇప్పటి వరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు. గురువారం హనుమకొండలో పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలని ఈ సమీక్ష చేస్తున్నాట్లు తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత లేదని చెప్పారు. జూన్ 4, 5వ తేదీల్లో రాష్ట్రంలోని రుతుపవనాలు ప్రవేశించనున్నాయని వివరించారు. ధాన్యం తరలింపునకు అన్ని మార్గాలు



ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఇసుక లారీలను సైతం ధాన్యం సరఫరాకు వాడుకోవాలకి తెలిపారు. 4వ తేదీ లోపు ధాన్యం, మక్కల కాంటాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ధాన్యం తరలింపుతోపాటు నగదు చెల్లింపు వెంటనే పూర్తి చేయాలని వారికి స్పష్టం చేశారు. ధాన్యం స్టోరేజ్ కోసం ఇతర జిల్లాల గోడౌన్‌లను సైతం ఉపయోగించుకోవాలని కోరారు. తాలు, తరుగు విషయంలో నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సూచించారు.

తమాషాలు చేయకుండా పనిచేయండి: పొంగులేటి వార్నింగ్

ధాన్యం కొనుగోలులో తాలు, తరుగు పేరుతో రైతులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఈ ఐదు రోజులు చాలెంజింగ్ పీరియడ్ అని అధికారులకు స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని కోరారు. తమాషాలు చేయకుండా పనిచేయాలని అధికారులకు మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్ల అంశం మాత్రం సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

# మహాలక్ష్మికి స్మార్ట్ కార్డులు..

మొదటి పేజి తరువాయి

స్మార్ట్ కార్డులు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక నుంచి ఆధార్ కార్డుకు బదులు స్మార్ట్ కార్డు చూపించాల్సి ఉంటుంది.

### జూన్ 2 నుంచి జారీ

స్మార్ట్ కార్డులు వచ్చే నెల 2వ తేదీ నుంచి అమల్లోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ సన్నాహక సమావేశం లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎం.డి.నాగిరెడ్డి ఈ విషయమై సమీక్షించారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధుల కేటాయింపు ప్రతిపాదనలు ఆర్థిక శాఖ మంత్రికి ఎం.డి. నాగిరెడ్డి వివరించడం తోపాటు స్మార్ట్ కార్డుల జారీకి సంబంధించిన వ్యయం గురించి వివరించారు. ఇందుకు ఆమోదం తెలుపడంతో తొలుత జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని, సాంకేతిక సమస్యలు పరిష్కరించుకొని జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై కసరత్తు జరుగుతోంది. స్మార్ట్ కార్డుకు సంబంధించిన విధివిధానాలు ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని అధికారులకు ఇంకా అందలేదు. త్వరలో సమాచారం అందే అవ కాశం ఉన్నట్టు చెబుతున్నారు. ఏటీఎం తరహాలో చిప్‌తో కూడిన స్మార్ట్ కార్డు జారీ చేస్తారు. ముందుగా ఆధార్ కార్డు, ఒక ఫొటో సేకరించి మహాలక్ష్ముల ప్రాథమిక సమాచారం చిప్‌తో అనుసంధానిస్తారు. ఈ స్మార్ట్ కార్డులో లబ్ధిదారుడి పూర్తి వివరాలు, ఫొటో, క్యూఆర్ కోడ్ ఉంటాయి. తర్వాత వారి పేర్లతో కార్డు జారీ చేస్తారు. అమల్లోకి వచ్చాక స్మార్ట్‌కార్డు చూపకుంటే ఉచిత ప్రయాణానికి అనుమతివ్వరు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9డిపోల పరిధిలో నెలకు సగటున 1.12కోట్ల మంది, ఏడాదికి 13.33 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు.

### దుర్వినియోగానికి చెక్

ఇతర రాష్ట్రాల వారు నకిలీ ఆధార్ కార్డులతో ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. బతుకు తెరువు కోసం పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి వలస వచ్చిన వేలాది మహిళా కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు, నకిలీ ఆధార్ కార్డుల సాయంతో బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీని వల్ల ఆర్టీసీకి పెద్ద మొత్తంలో ఆదాయానికి గండి పడుతోంది. ఈ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ




బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. కార్డుల జారీ దరఖాస్తు చేసుకునే విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవడానికి, సమీప కార్డుల జారీ కేంద్రాన్ని కనుగొనడానికి టీఆర్ఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి సమారాన్ని త్వరలో పొందుపరుస్తారు. కార్డులు అందే వరకు ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు.

# నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్ !

మొదటి పేజి తరువాయి

మే 3న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షను పేపర్ లీక్ అయ్యిందన్న కారణంతో మే 12న రద్దు చేశారు. అనంతరం జూన్ 21న రీ-టెస్ట్ పెడతామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్ లైన్ లో నిర్వహిస్తామని తెలిపారు. కాగా, మే 3న దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో మొత్తం 5,400కు పైగా కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష జరిగింది. 22 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ ఎగ్జామ్ రాశారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ కారణంగా ఎగ్జామ్ రద్దవ్వడంతో వారు మరోసారి జూన్ 21న పరీక్షను రాయనున్నారు. మరోవైపు నీట్ యూజీ పేపర్ లీక్‌పై రాజకీయ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. పరీక్షల నిర్వహణలో




కేంద్ర సర్కార్ విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోందని ఆరోపించారు. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శల నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం, నీట్ రీ టెస్ట్ పై దృష్టి సారించింది. ఇదిలా ఉండగా, నీట్ యూజీ అభ్యర్థుల పరీక్ష ఫీజు రీఫండ్ ప్రక్రియకు సంబంధించిన బ్యాంక్ ఖాతా వివరాల సమర్పణ గడువును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూా) పొడిగించింది. మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్షకు సంబంధించిన అంతరాయాల నేపథ్యంలో ఈ ఫీజు రీఫండ్ ప్రక్రియ నడుస్తోంది. వాస్తవానికి మే 27తో ముగియాల్సిన ఈ గడువును 2026 జూన్ 22 వరకు పొడిగిస్తూ ఎన్‌టీఏ ప్రకటించింది. అభ్యర్థులు నీట్ 2026 రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా తమ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించి, నేరుగా తమ ఖాతాల్లోకి ఫీజు రీఫండ్ పొందవచ్చు.

# ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా- తదుపరి సీఎంగా డీకే శివకుమార్?

మొదటి పేజి తరువాయి

తన కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరని ఆయన వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని నమ్ముతానని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగాలని కోరుకుంటానని వెల్లడించారు. అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నారు. తాను రాజ్యాంగాన్ని గౌరవిస్తానని చెప్పారు. "నేను ముఖ్యమంత్రి పదవికి రాజ్‌భవన్‌లో రాజీనామా సమర్పించాను. గవర్నర్ ప్రస్తుతం బెంగళూరులో లేరు . కాబట్టి, నా రాజీనామా పత్రాన్ని వారి కార్యాలయంలో ఆయన కార్యదర్శికి అందజేశాను. ఆ తర్వాత వారు తీసుకునే నిర్ణయానికి సంబంధించిన విధానం వారి ఇష్టం. కానీ ఒకసారి ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన తర్వాత దాన్ని ఆమోదించి తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించడం వారి బాధ్యత. నా రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. మా పార్టీ (కాంగ్రెస్) 135o1 స్థానాలను గెలుచుకుంది. దీనికి తోడు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా మా ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. కాబట్టి మాకు సంపూర్ణ మెజారిటీ ఉంది. అందువల్ల రాజ్యాంగబద్ధంగా తదుపరి ముఖ్యమంత్రికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేయాలనుకుంటున్నాను. అధిష్ఠానం సూచనలతో రాజీనామా చేశాను. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు ధన్యవాదాలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవలందించే అవకాశం వచ్చింది. రాజ్యాంగమే మా ధర్మం ప్రజలే మా దేవుళ్లు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. నా కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరాను. పార్టీలో చేరినప్పటి నుంచి కాంగ్రెస్ నన్ను ఆదరించింది. సీఎంగా, ఎల్‌వోపీగా రెండుసార్లు సేవలందించాను. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవలందించాను. నేను రాజ్యాంగాన్ని గౌరవిస్తాను. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చే యత్నం చేశాను. మేనిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చాను. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారంటీలు నెరవేర్చాను. శాసనసభలో మాకు పూర్తి మెజారిటీ ఉంది. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి.



తలసరి ఆదాయంలో కర్ణాటక అగ్రస్థానంలో ఉంది. జీఎస్టీ వసూళ్లలో కర్ణాటక రెండో స్థానంలో ఉంది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశం లేదు. రాజ్యసభకు వెళ్లాలని అధిష్ఠానం సూచించింది. రాజ్యసభకు వెళ్లబోనని హైకమాండ్‌కు చెప్పా. కర్ణాటకలో ఎమ్మెల్యేగానే కొనసాగుతా. రాజకీయాల్లో క్రియాశీలకంగానే ఉంటా. నా ఆదర్శాల విషయంలో ఎప్పుడూ రాజీపడను. తదుపరి ముఖ్యమంత్రిని శాసన పక్షం, హై కమాండ్? నిర్ణయిస్తుంది."

### సిద్ధరామయ్య, కర్ణాటక ముఖ్యమంత్రి
### సీఎం పదవి చేపట్టనున్న డీకే శివకుమార్!

అంతకుముందు ఈ ఉదయం బెంగళూరులోని తన అధికారిక నివాసంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు సిద్ధరామయ్య అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా తన రాజీనామా విషయాన్ని మంత్రులకు తెలియజేసిన సిద్ధరామయ్య తదుపరి సీఎం డీకే శివకుమార్ అని ప్రకటించారు. సిద్ధరామయ్యకు డీకే శివకుమార్ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత వారిద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన మద్దతుదారులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. శివమొగ్గలోని శివప్ప నాయక సర్కిల్ వద్ద ఆయన మద్దతుదారులు ధర్నాకు దిగారు. కురుబ సామాజికవర్గానికి చెందిన నేతలు ఈ నిరసనకు నాయకత్వం వహించారు. రెండు పొట్టేళ్లను కూడా ఘటనా స్థలానికి తీసుకువచ్చారు. సిద్ధరామయ్య నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తంచేస్తూ రోడ్డుపై టైర్లను తగులబెట్టారు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అన్న రామయ్య అహిందా నేత సిద్ధరామయ్య అంటూ ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. ముఖ్యమంత్రిగా కొనసాగాలని డిమాండ్ చేశారు. యాద్గిర్‌లో సిద్ధరామయ్య వీరాభిమాని రాజ్‌కుమార్ గణీర్ అనే వ్యక్తి సుభాష్ చంద్ర సర్కిల్ వద్ద మౌనప్రదర్శనకు దిగారు. ఆయన రాజీనామా నిర్ణయంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు అష్టకష్టాలు.

**ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం,**
**నాగవరం గోదాం వద్ద రైతుల ఆగ్రహం.**
**అధికారుల పర్యవేక్షణ ప్రకటనలకే పరిమితం**
**మిల్లర్లు, సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం**





వనపర్తి బ్యూరో మే 28 (వార్త నిర్భయం,) కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ధాన్యం అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అష్టకష్టాలు తప్పడం లేదు. అధికారుల పర్యవేక్షణ కేవలం ప్రకటనలకే పరిమితమైందని రైతులు మండిపడుతున్నారు. వనపర్తి జిల్లా నాగవరం సేవాలాల్ గోదాంలో ధాన్యం నిల్వ చేసేందుకు అధికారులు నిరాకరించడంతో రైతులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. రోజుల తరబడి కల్లాల్లో ధాన్యం ఆరబెట్టి గోదాంకు తెస్తే, స్థలం లేదంటూ వెనక్కి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం తరలింపులో రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించకపోవడంతో కాంటాలు నిండిపోయి కొత్త ధాన్యం తీసుకోవడం లేదు. దీంతో రైతులు వారం రోజులుగా గోదాంల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఖరిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఇప్పుడు కనీసం ధాన్యం కూడా కొనలేని దుస్థితికి తెచ్చారని నిప్పులు చెరుగుతున్నారు. వర్షాలకు ధాన్యం తడిసిపోతే నష్టం ఎవరిదని ప్రశ్నిస్తున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి. గోదాంల్లో సరిపడా స్థలం కల్పించాలి. మిల్లర్లపై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# చర్లపల్లి గ్రామంలో కంప చెట్లు తొలగింపు



జడ్చర్ల మే 28 వార్త నిర్భయం జడ్చర్ల మండలం చర్లపల్లి గ్రామంలో ఉన్న బిటి రోడ్డు కు ఇరువైపులా కంప చెట్లు మురికి తుమ్మ చెట్లు పెరిగిపోవడంతో రహదారి పై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది, దీంతో సర్పంచ్ జోగు లక్ష్మమ్మ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు కు ఇరువైపులా ఉన్న కంప చెట్లు తొలగించారు, సర్పంచ్ జోగు లక్ష్మమ్మ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు బాటసారుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని కంపచెట్లు తొలగించడం జరిగిందని తెలిపారు, ప్రజ సమస్యలపై గ్రామస్తులకు ఏళ్ల వెళ్ళల సేవలు అందిస్తామని చెప్పారు,ఈ కార్యక్రమంలో రమణ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ నగర్ లో బోర్ రిపేర్ నీటి సమస్యకు పరిష్కారం



జడ్చర్ల మే 28 వార్త నిర్భయం

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డు లో రాజీవ్ నగర్ కాలనీ లో 3 నెలలుగా నీరు ఇబ్బందులు అవస్థలు పడుతున్నారు, గురువారం కాలనీ వాసుల నీటి సమస్య పై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనంత కిషన్ అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు బోర్ కు స్టాటర్ మీటర్ కనెక్షన్ ఇప్పించడం తో నీటి సమస్య పరిష్కారం అయింది.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అనంత కిషన్ తెలిపారు. నీటి సమస్యను పరిష్కరించడంలో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తయ్యబ్, సుల్తాన్,లాలూ, రాములు, బాబా తదితరులు పాల్గొన్నారు

# ఏదుల మండలం కాంగ్రెస్.కార్యకర్తల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**ఏదుల మండలం పందెం.సుఖేందర్ రెడ్డి.మండల అధ్యక్షుడు సన్మానం**





ఏదుల మండలం మే 28( వార్త నిర్భయం) ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నన్ను నియమించడం పట్ల నా హృదయం ఆనందంతో నిండిపోయింది. ఈ బాధ్యతను ఒక పదవిగా కాకుండ.ప్రజలకు, పార్టీకి మరింత దగ్గరగా పనిచేసే అవకాశంగా భావిస్తున్నాను.నాపై విశ్వాసం ఉంచిన పార్టీ అధిష్టానం, మా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి కి, జిల్లా నాయకత్వానికి, ముఖ్యంగా నన్ను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.కాంగ్రెస్ పార్టీ అనేది సాధారణ కార్యకర్తకు గౌరవం ఇచ్చే పార్టీ. అలాంటి పార్టీలో నాకు ఈ అవకాశం రావడం గర్వకారణం. ఇకపై మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతాను.ప్రజల సమస్యలే నా అజెండా. రైతుల కష్టాలు, యువత నిరుద్యోగం, మహిళల సమస్యలు, పేద ప్రజల ఇబ్బందులపై నిరంతరం పోరాడుతాను. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తాను.ఈ బాధ్యత నాపై పెట్టిన నమ్మకానికి ప్రతిఫలంగా. ప్రజల మధ్య ఉంటూ, కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ, ఏదుల మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా నిలబెడతాను.ఇది ఒక్క పందెం.సుఖేందర్ రెడ్డి విజయం కాదు.కాంగ్రెస్ కార్యకర్తల.కుటుంబం మొత్తం విజయం.జై కాంగ్రెస్ జై రేవంతన్న జై తెలంగాణ

# వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి

**ఎన్టీఆర్ మధుర గీతాలతో మార్మోగిన సీఐటీయూ కార్యాలయం.**



వనపర్తి బ్యూరో మే 28 (వార్త నిర్భయం,)

వనపర్తి పట్టణ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కళాకారుల ఐక్యవేదిక వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, సైకిల్‌పై పాలు అమ్ముకునే స్థాయి నుంచి మహానటుడిగా ఎదిగిన ఎన్టీఆర్ జీవితం ఎందరికో స్ఫూర్తి అని కొనియాడారు. సాంఘిక, జానపద, పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ఎలా ఉంటారో తెలియదు కానీ, ఎన్టీఆర్ వేసిన ఆ పాత్రలను చూసిన తెలుగు ప్రజలకు ఆయనే దేవుడిలా కనిపించారని గుర్తుచేశారు.తెలుగు ప్రజల జీవన విధానాన్ని మార్చే విధంగా ఎన్నో అభ్యుదయ, భక్తి చిత్రాలు తీసి సమాజాన్ని చైతన్యపరిచారని తెలిపారు. ఆయన గురించి చెప్పాలంటే ఒక గ్రంథమే అవుతుందని, ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం తెలుగు ప్రజల బాధ్యత అని అన్నారు. వనపర్తి కళాకారులు, గాయకులు పాల్గొని ఎన్టీఆర్ సినిమాల్లోని మధురమైన పాటలను ఆలపించి శ్రోతలను అలరించారు. రానున్న రోజుల్లో ప్రజల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నందిమల్ల రాములు, డి. రవిప్రసాద్, గంధం రాజు, గంధం రవి, అతిథిగా విచ్చేసిన ఆర్ఎంఓ రవిశంకర్, ఎస్. రవిప్రసాద్ గౌడ్, హెచ్. గోవింద్, వెంకట్, నందిమల్ల సాంబయ్య, ఎం. సంజీవ్, డీఎస్పీ నాయకులు భీముడు, సూర్య ప్రకాష్, డి. గట్టయ్య, బి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్ సావర్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తలుపునూరు గ్రామస్తులు.

రేవల్లి, మే 28 (వార్త నిర్భయం) :

రేవల్లి మండలంలోని తలుపునూరు గ్రామంలో చైతన్య యువజన సంఘం అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు హిందుత్వ భావజాల రూపకర్త వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి కార్యక్రమాన్ని సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ సావర్కర్ బ్రిటిష్ పాలనను ఎదిరించి రెండు యావజీవ కారకార శిక్షలు అనుభవించి దేశం కోసం పోరాడిన గొప్ప దేశభక్తుడని. గొప్ప సంఘసంస్కర్త. విప్లవకారుడని.ప్రశంసించారు మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గల భగూర్ గ్రామంలో జన్మించారు చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి విప్లవ కార్యకలాపాలలో విద్యార్థి దశనుండే పాల్గొంటూ మిత్రమేళా లో పాల్గొంటూ మిత్రమేళా అనే రహస్య సంస్థను స్థాపించారు. తర్వాత ఇది అభినవభారత్ గా మారింది. ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లి అక్కడ ఇండియా హౌస్ ద్వారా విప్లవ భావాలను వ్యాప్తి చేశారు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడినందుకు ఆయనకు 50 సంవత్సరాల ద్వీపాంతర శిక్ష విధించారు అండమాన్ లోని సెల్యులార్ జైలులో 11 ఏళ్లపాటు అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు రత్నగిరి జైలులో ఉన్న సమయంలో హిందుత్వ అనే రాజకీయ జాతీయ వాద భావజాలాన్ని అభివృద్ధి చేశారు హిందూ మహాసభలో ప్రముఖ పాత్ర పోషించేవారు. అంటరానితర నిర్మూలనకు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా రత్నగిరిలో ఎన్నో ఉద్యమాలు చేశారు. అందరికీ ఆలయ ప్రవేశాన్ని కల్పించాలని పోరాడారు జీవిత చరమాంకంలో తన లక్ష్యం నెరవేరిందని భావించి ఫిబ్రవరి 1, 1966 నుండి నిరాహారదీక్ష చేసి ఫిబ్రవరి 26 1966న ముంబైలో కన్నుమూశారు ఇంతటి గొప్ప మహావీరుని జయంతి కార్యక్రమం మొట్టమొదటిసారిగా మన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అధ్యక్షులు భాస్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో



వీరితోపాటు గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కార్డులో అన్ని సంక్షేమ పథకాలు

**సమగ్ర సంక్షేమ కార్డు'పై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు**
**ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్‌తో పారదర్శకత,**
**అర్హులకే ఫలాలు అందేలా చర్యలు**



హైదరాబాద్, మే 28.(వార్త నిర్భయం,)

రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు - యూనిఫైడ్ కార్డ్' రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి. అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో సీఎం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. కార్డులో ఏముంటాయి? ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్ కార్మిక శాఖ, విద్యాశాఖ, బీమా పథకాల లబ్ధి వివరాలు ప్రజల ఆరోగ్య ప్రొఫైల్ ఇటీవల జరిగిన సమగ్ర కుటుంబ, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే డేటా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు ఈ డేటాను కృత్రిమ మేధస్సు సహాయంతో విశ్లేషిస్తే పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. నిజమైన అర్హులకు పథకాలు కచ్చితంగా చేరతాయని, అదే సమయంలో అనర్హులను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. అవసరమైతే ఆధార్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇవ్వడంపైనా ఆలోచించాలన్నారు. మరణ ధృవీకరణ పత్రం జారీ అయిన వెంటనే ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరి తక్షణ చర్యలు మొదలయ్యేలా వ్యవస్థ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరుగా కార్డులు జారీ చేసే విధానానికి బదులుగా, ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఒకే సమగ్ర కార్డు ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న యువ అధికారులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. కేరళ తరహాలో గల్ఫ్ దేశాలకు వెళ్లే ఉద్యోగుల కోసం నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, పాస్‌పోర్ట్, వీసాల సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు



వరంగల్ ప్రతినిథి మే 28 (వార్త నిర్భయం) బక్రీద్ పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని పలు ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి. మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తెలిపారు.నేడు బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఎల్బి నగర్, మట్టేవాడ, ఫోర్ట్ వరంగల్ ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ-మురళి ని ముస్లిం మత పెద్దలు శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, బక్రీద్ అనేది త్యాగానికి ,విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక అని తెలిపారు.తమ కుటుంబ సభ్యులుగా భావించి తమరిని ఈద్గా ప్రార్థనా కార్యక్రమాలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, ఈద్గా కమిటి సభ్యులకు, ప్రజలకు కొండ సురేఖ మురళీధర్ రావు ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీలకు దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో తెచ్చిన రిజర్వేషన్ల వల్ల ఎందరో ముస్లింల జీవితాలు బాగుపడ్డాయని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పునరంకితమైందని చెప్పారు. మైనార్టీల కోసం విద్యా,ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పలు రంగాల్లో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ తెలిపారు.సమాజంలో శాంతి,సామరస్యాలు నెలకొనాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రేమ, త్యాగం, సోదరభావానికి ప్రతీక బక్రీద్.

### ఐనవోలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లింలకు ఈద్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ మే 28 (వార్త నిర్భయం)

హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ పర్వదినం ప్రేమ, త్యాగం, సోదరభావానికి ప్రతీక అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఈద్గాలో శనివారం నిర్వహించిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగభావాన్ని పెంపొందించడమే బక్రీద్ ముఖ్య సందేశమని అన్నారు. త్యాగబుద్ధి, నిజమైన భక్తిప్రపత్తులు కలిగినవారే దైవకృపకు పాత్రులవుతారని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో సాటి మనిషిని ప్రేమించి, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసేవారే నిజమైన దైవభక్తులుగా నిలుస్తారని అన్నారు. హజ్రత్ ఇబ్రహీం చూపిన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో



సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, ముస్లిం మత పెద్దలు, సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజానగరం నియోజకవర్గ ఆలయాల అభివృద్ధి, పుష్కరాల పనులపై ఎమ్మెల్యే విస్తృత స్థాయి సమీక్ష

### శ్రీ రంగనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం 55 ప్రతిపాదనలు.

రాజమండ్రి మే 28 ( వార్త నిర్భయం) రాజానగరం నియోజకవర్గ పరిధిలోని దేవాలయాల సమగ్ర అభివృద్ధి, రానున్న పుష్కరాల పనులపై నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ దేవాదాయ (ఎండోమెంట్) శాఖ అధికారులతో గురువారం రాజానగరం కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని పురాతన, ప్రముఖ ఆలయాల పునర్నిర్మాణం, భక్తులకు కల్పించాల్సిన కనీస సదుపాయాలపై అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో చర్చించిన ముఖ్యమైన అంశాలు మరియు ఎమ్మెల్యే ఆదేశాలు: అత్యంత ప్రతిష్టాత్మకమైన శ్రీ రంగనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు వెంటనే వేగవంతం చేయాలి.నియోజకవర్గంలో కొత్త గుడుల నిర్మాణం కోసం శ్రీవాణి పథకం కింద ఇప్పటికే 55 ప్రతిపాదనలను అందజేశాం. వీటికి సంబంధించిన నిధుల మంజూరు ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.కనుపూరు శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి సంబంధించి ఇప్పటికే డి పి ర్ (.డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ) సిద్ధమైంది. సి.జి.ఎఫ్ (సి జి ఫి. ) నిధులను వినియోగించి ఈ దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచాలి.ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం తక్షణమే విద్యుత్ సదుపాయం, వాటర్ ట్యాంక్, బోరు బావి మరియు వంటశాల (పోటు) అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి, పనులను త్వరితగతిన ప్రారంభించాలి. నియోజకవర్గంలోని చిన్న ఆలయాల అర్చకులకు అండగా నిలిచే దీపదూప నైవేద్యం పథకం కింద 63 దరఖాస్తులను అందజేయడం జరిగింది. ఈ దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయి విచారణను (ఫీల్డ్వేరిఫికేషన్ ) వేగవంతం చేసి, అర్హులకు త్వరగా న్యాయం చేయాలి. రానున్న పుష్కరాలను పురస్కరించుకుని



నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి మొదటి దశలో రూ.1.25 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటితో పాటు మరికొన్ని దేవాలయాలకు ధ్వజస్తంభాల ఏర్పాటు, ఇతర అత్యవసర పనుల ఆవశ్యకత ఉంది. ఆయా పనులకు సంబంధించిన అదనపు ప్రతిపాదనలను కూడా వెంటనే సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి (ఇ.ఓ) సుబ్బారావు, డీ.ఇ.ఇ ఉదయ్ కుమార్, అన్నవరం దేవస్థానం అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# అతివేగం ప్రమాదకరం రహదారుల భద్రత పాటించండి

### కోరుకొండ నార్త్ జోన్ డిఎస్పి జీవన

రాజమండ్రి ప్రతినిధి మే 28 ( వార్త నిర్భయం )గోకవరం వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకొండ నార్త్ జోన్ డిఎస్పి సిహెచ్ జీవన్ తెలిపారు. ప్రమాదకరమైన మలుపులలో వేగం తగ్గించి ప్రయాణించాలని సూచించారు. ఇందుకుగాను కొత్తపల్లి వద్ద ఇటీవల కాలంలో ప్రమాదానికి గురైన రోడ్డు మలుపు వద్ద ఇసుకతో కూడిన డ్రమ్ములను డి.ఎస్.పి ఏర్పాటు చేశారు .ప్రయాణం చేయాలని నిర్ణయించుకున్నప్పుడు ముందుగానే సమయం కేటాయించాలని ఆలస్యంగా బయలుదేరి కంగారు డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ పెట్టుకోవాలని, బైక్ మీద ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆమె వాహనదారులను హెచ్చరించారు. ప్రాణ విలువ చాలా విలువైనదని అతివేగంతో కుటుంబాలలో విషాదాలు నింపుకోవద్దని డీఎస్పీ జీవన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ వి వి ఎస్ మూర్తి, గోకవరం ఎస్ఐ పవన్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## భక్తిశ్రద్ధలతో బక్రీదు పండుగ గోకవరం జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు.



రాజమండ్రి మే 28 (వార్త నిర్భయం)



తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఉన్న జామియా మసీదులో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక నమాజ్‌కు చుట్టుపక్కల గ్రామాల నుంచి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జామియా మసీదు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నమాజ్‌కు వచ్చినవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదు మౌలానా మాట్లాడుతూ, పవిత్రమైన బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని తెలిపారు. అల్లాహ్ ఆజ్ఞ మేరకు హజ్రత్ ఇబ్రహీం ప్రవక్త చూపిన త్యాగనిరతిని స్మరిస్తూ ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. బక్రీద్ రోజున ముస్లింలు మేక, గొర్రెను ఖుర్బానీ ఇస్తారని, ఆ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండవ భాగం బంధువులు, స్నేహితులకు, మూడవ భాగం కుటుంబ సభ్యులకు పంచుతారని మౌలానా తెలిపారు. గోకవరం మండల ప్రజలకు, ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమకొండలో వరి ధాన్యం కొనుగోళ్లపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం



హనుమకొండ మే 28 ( వార్త నిర్భయం ) హనుమకొండ, మే 28: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కార్యకలాపాలపై హనుమకొండలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (×ణూజ)లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో వరంగల్ కుడా ఛైర్మన్ మరియు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు పాల్గొని, రైతుల సమస్యలు మరియు ధాన్యం సేకరణ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశం అనంతరం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన అవగాహన పోస్టర్లను మంత్రులు, ప్రజాప్రతినిధులు కలిసి ఆవిష్కరించారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి, ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు కొనసాగిస్తామని నేతలు తెలిపారు.

## బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్‌లో చేరిక. ఎమ్మెల్యే మేఘారెడ్డి సమక్షంలో కండువా కప్పి ఆహ్వానం. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి.



వనపర్తి బ్యూరో మే 28 (వార్త నిర్భయం,)

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్ద మద్దిలేటి, మౌలాలి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు యాపట్ల రాంరెడ్డి, గొల్ల భీముడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని, కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, పార్టీ శ్రేణులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్యాగం, ప్రేమ, సహనం, సేవాభావానికి ప్రతీక బక్రీద్

### గోపాలపేట రోడ్డు ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు ఈద్ శుభాకాంక్షలు.

### వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



వనపర్తి బ్యూరో మే 28 (వార్త నిర్భయం) ,త్యాగం, ప్రేమ, సహనం, సేవాభావానికి ప్రతీకగా నిలిచే పవిత్ర పండుగ బక్రీద్ అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా వనపర్తి గోపాలపేట రోడ్డులోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆత్మీయంగా పలకరించి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయడానికి బక్రీద్ వంటి పండుగలు దోహదపడతాయన్నారు. మత సామరస్యం, పరస్పర గౌరవం మన సమాజానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా శాంతి, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ మాధవి రమేష్, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా కంబాల సేవలు సోమలమ్మ అన్నసమారాధనకు రూ.1,11,116 విరాళం.



రాజమండ్రి ప్రతినిధి మే 28 (వార్త నిర్భయం) పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల గ్రామంలోని శ్రీ సోమలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాత్రి నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.1,11,116 భారీ విరాళం ప్రకటించారు. అమెరికాలో ఉన్న కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామసేన సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టుచీర సమర్పించారు. అనంతరం విరాళం చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ, కంబాల శ్రీనివాసరావు జగ్గంపేట, రాజానగరం నియోజకవర్గాలతో పాటు గిరిజన ప్రాంతమైన రంపచోడవరం నియోజకవర్గంలోనూ విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ఏడాది కూడా అమ్మవారి అన్నసమారాధనకు ఆయన రూ.1,11,116 విరాళం అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, పోలవరం జిల్లా రామసేన ఇంచార్జ్ కడబాల సుధా, నాగ రమేష్, వీరాంజలి, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, మంగరాతి పద్దరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ ఆర్డీవో వెంకటేష్..



హనుమకొండ ప్రతినిధి మే 28 ( వార్త నిర్భయం )హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారిని హనుమకొండ నూతన ఆర్డీవో వెంకటేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇటీవల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్, ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.